నీరు, దాని సంఘటిత మూలకాలు

నీటి ఘనపరిమాణాత్మక సంఘటనం

1. భూమి ఉపరితలంలో నీటి భాగం?

జ. 3/4 వంతు

2. మానవ శరీరం భారంలో నీటి శాతం?

జ. 60–70 శాతం

3. రెండు ఘ.పల హైడ్రోజన్, ఓ ఘ.ప. ఆక్సిజన్‌లను మండించి నీటిని తయారు చేసినవారు?

జ. కేవెండిష్ (1784)

4. నీటి రసాయన నామం?

జ. హైడ్రోజన్ మోనాక్సైడ్

5. నీటి సాంకేతికం?

జ. H_2O

6. నీటి గుండా విద్యుత్‌ను ప్రవహింపచేస్తే ఆక్సిజన్, హైడ్రోజన్‌లుగా విడిపోవుటను ఏమంటారు?

జ. నీటి విద్యుద్విశ్లేషణం

7. హైడ్రోజన్, ఆక్సిజన్‌లు కలిసి నీరు ఏర్పడడం?

జ. నీటి సంఘటనం

8. 2 ఘ.ప.ల హైడ్రోజన్, 1 ఘ.ప. ఆక్సిజన్‌తో చర్యచెంది ఎన్ని ఘ.ప.ల నీరు ఏర్పడుతుంది?

జ. 2 ఘ.ప. నీరు

9. నీటి విద్యుద్విశ్లేషణ ప్రక్రియలో నీటి గుండా విద్యుత్ ప్రవహించడానికి నీటికి కలపాల్సింది?

జ. సోడియం క్లోరైడ్ (NaCl) లవణం

10. నీటి విద్యుద్విశ్లేషణ ప్రక్రియలో పరీక్ష నాళికలో ఉండే తక్కువ ఘ.ప. కలిగిన వాయువు?

జ. ఆక్సిజన్

11. నీటి విద్యుద్విశ్లేషణ ప్రక్రియలో హైడ్రోజన్ వాయువును ఎలా గుర్తిస్తారు?

జ. మండుచున్న అగ్గిపుల్ల టప్ అనే శబ్దంతో ఆరిపోవడం వల్ల

12. నీటిని యూనివర్సల్ ద్రావణి అని ఎందుకు అంటారు?

జ. నీటికి అనేక పదార్థాలను కరిగించుకునే గుణం ఉండడం వల్ల

13. నీటిని శుద్ధి చేసే ప్రక్రియలో సెడిమెంటేషన్ ట్యాంక్‌లోని నీటికి పటికను ఎందుకు కలుపుతారు?

జ. మురికి కణాలు తొందరగా ట్యాంక్ అడుగుభాగం చేరడానికి

14. వాయువులన్నింటిలోకి తేలికైన వాయువు?

జ. హైడ్రోజన్ వాయువు

15. 1 లీటరు హైడ్రోజన్ భారం?

జ. 0.09 గ్రాములు

16. లోహాలను ఆమ్లంతో చర్య చెందిస్తే హైడ్రోజన్ వెలువడుతుందని తెలిపిన వారు?

జ. హెన్రీ కేవెండిష్